తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | పెద్దపల్లి | జగిత్యాల
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం
03 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

○ మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ మహిళల ప్రత్యేక శ్రద్ధ ○ మొక్కల సంరక్షణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలి

○ ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే జిల్లాల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్, 1892 ఇండ్ల బేస్మెంట్,414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర, ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు.ఈ సమావేశంలో పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈవో నరేందర్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్దం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ ఎండి, బషిరొ ద్దిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యూనివర్సిటీ పీజీ కళాశాలలో మెగా స్పెషల్ క్యాంప్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో మెగా స్పెషల్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ బ్రాంచ్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడారు.బెదిరించడం,డబ్బు ఆశ చూపించి లొంగదీసుకోవడం, సైబర్ నేరగాళ్ల నైజం-సైబర్ క్రైమ్ బ్యాంచ్ సిఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు.మహిళల భద్రత-షీ టీం బాధ్యత-రామగుండం పోలీస్ కమిషనరేట్-షీ టీం మహిళా కానిస్టేబుల్ స్నేహలత ఏడు రోజుల పాటు నిర్వహించే మెగా స్పెషల్ క్యాంప్‌లో భాగంగా రెండవ రోజు గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసులు..రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షీటీం వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సైబర్ క్రైమ్ బ్రాంచ్ సిఐ కృష్ణమూర్తి, షీటీం స్నేహలత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు.

**మహిళల భద్రత షీ-టీం బాధ్యత: షీ-టీం స్నేహలత..**
బాలికలు, మహిళా విద్యార్థులు కళాశాల ఆవరణంలోనూ ఇంటి బయట వివిధ కార్యక్రమాల సందర్భంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.అపరిచిత వ్యక్తులకు మీ ఫోన్ నంబర్, వ్యక్తిగత గోప్యతకు చెందిన విషయాలు షేర్ చెయ్యకుండా జాగ్రత్త వహించాలన్నారు.సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత భద్రతకు ప్రమాదం పొంచి ఉందన్నారు.ఫేస్‌బుక్, ఫ్రెండ్‌షిప్,ఇన్‌స్ట్రా గ్రామ్, యూట్యూబ్ రీల్స్ లైకులకు, వాట్సాప్ చాట్‌ల విషయంలో మోసపోకుండా అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండి రక్షణాత్మక దోరణిలో భద్రత పాటించాలన్నారు.వ్యక్తిగత భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్నేహలత అన్నారు.ఫోన్లు చేసి వ్యక్తిగత ప్రయోజనం/లాభం కల్పిస్తామని టెంప్ట్ చెయ్యడం సైబర్ క్రైమ్ మోసగాళ్ల పన్నాగమన్నారు.ఇవన్నీ సైబర్ క్రైమ్ నేరగాళ్లకు వెన్నతో పెట్టిన విద్యన్నారు.సైబర్ క్రైమ్ సెక్సువల్ హెరాస్మెంట్-సీశ్యామ్ గురించి వివరించారు.లోన్‌యాప్‌లు ఉపయోగించరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

# సమన్వయంతో లక్ష్యాలు సాధించాలి

○ రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాలి.. ○ 2.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి..

○ అన్ని ఏరియాల్లోనూ పొదుపు చర్యలు పాటించాలి..○ బొగ్గు నాణ్యత, ఉత్పత్తి వ్యయం తగ్గించడంపై ప్రత్యేక దృష్టి.. ○ ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమవంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు,ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు.ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు,అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని,ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.మంగళవారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని, జరిగిన నష్టాన్ని పూడ్చుకుని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యం నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, రికార్డులను ఆన్లైన్ చేయాలన్నారు.ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలన్నారు. కొత్తగూడెంలో వీకే కోల్ మైన్, ఇల్లందులో జేకే ఓసి గనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఏడాది ప్రారంభించదలచుకున్న మూడు గనుల వల్ల 10మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని,అలాగే వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ అంశాలను



దృష్టిలోఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గ్రౌతమ్‌పొట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న,జీఎం (కోఆర్డినేషన్,మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ) ఎ.మనోహర్ కార్పోరేట్ జీఎంలు,అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# బ్రేయిన్ స్ట్రోక్‌తో కాంట్రాక్టు కార్మికుడి మృతి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా సివిల్ డిపార్టుమెంటులో విధులు నిర్వహిస్తున్న చిప్ప శంకర్ (50) అనే కాంట్రాక్టు కార్మికుడు బ్రేయిన్ స్ట్రోక్‌తో సోమవారం రాత్రి మరణించాడు. అతని స్వంత గ్రామమైన పెంచికల్‌పేట్‌లో నివాసవ ఋంటు ఆర్జీ-2 ఏరియా సివిల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుడిగా అపారమైన సేవ లను అందించాడు. ఆయన సమర్ధత, నిబద్దత, మానవీయ విలువలు సివిల్ విభాగంలో ఎం తో చురుకుగా పని చేసేవాడని పలువురు కొనియాడారు. విధులు నిర్వహించే సమయంలో అనుకోకుండా హైబీపీ పెరుగడంతో కింద పడిపోయాడని దీంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. వెంటనే నాణ్యమైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించగా అక్కడ బ్రేయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో బ్రేయిన్ స్ట్రోక్ వచ్చి మరణించాడని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు సంతాపం ప్రకటించారు. మృతునికి ఒక కుమార్తె, కుమారుడు కలడు.

# కేసీఆర్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోం

## మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని, వేములవాడ అర్బన్ మండల మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. మంగళవారము అర్బన్ మండలంలోని ఆరేపల్లి బ్రిడ్జి పై కేసీఆర్ చిత్రపటంతో నిరసన తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మిడ్ మానేరు జలాశయంలోని కాళేశ్వరం నీటితో కెసిఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుం దన్నారు. రైతులకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యాఖ్యానిం చడం సరైంది కాదన్నారు.ప్రాజెక్టులో లోపాలు ఉంటే మరమ్మతులు చేయాలి కానీ రాజకీయ లబ్ధి కోసం దానిని వాడుకోవడం సరైంది కాదని కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నా రన్నారు.రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పావని గౌడ్, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు,మాజీ వైస్ ఎంపిపి ఆర్ సి రావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు వెంటనే జీతాలు అందజేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి).**గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు అందజేయాలనీ,వారికికనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని ,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. మంగళవారం వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవ%శీ%ఛలో గ్రామపంచాయతి కార్మికుల సమస్యల పైనఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు 3 నెలలుగా జీతాలు రాక పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్షల్లో వేతనాలు పొందే వారికి ప్రతి నెలా జీతాలు ఇస్తున్నారని, చిన్న వేతనాలు పొందే వారికి వేతనాలు ఆపుతున్నారన్నారు.ఊరి అభివృద్ధిలో భాగంగా పనిచేస్తున్న వీరికి 3 నెలలుగా జీతాలు రాకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికుల జీవో 51 రద్దు చేసి,జీవో 60 ని అమలు చేయాలని, సుప్రీం కోర్ట్ చెప్పిన విదంగా కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు.హెల్త్ కార్డు లు ఇవ్వాలని, ప్రమాదభిమా సౌకర్యం రూ 25 లక్షలు ఇవ్వాలని,గతంలో నూకలమర్రిలో గస్కంటి పోచయ్య కు ప్రమాదవశాత్తు మరణించడంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు ఇన్సూరెన్స్ లేక పోవడంతో ఆయనకు ఎలాంటి బెనిఫిట్స్ అందలేదన్నారు. గ్రామపంచాయతీ వాహనాలకు కచ్చితంగా ఇన్సూరెన్స్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, గతంలో కాంగ్రెస్ పెద్దలు ప్రతి ధర్నాలో పాల్గొని కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందని,ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. ఆయన వెంట గ్రామపంచాయితీ కార్మిక సంగం జిల్లా కన్వీనర్ దుంద్రపెల్లి. రవీందర్,ఈసరి దేవన్న, గుండయ్య, చిట్యాల వెంకటేశం,కంసాని నాగరాజు కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు



**జగిత్యాల బ్యూరో ( సెప్టెంబర్ 2) జనం సాక్షి:**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశం చారు.మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలోని చింతకుంట చెరువు, కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్ పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికా రులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచి నీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించా లన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిసి గోష్ కమిషన్ పై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**కాళేశ్వరం కూలిందని,అవినితి జరిగిందని పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన ధర్నా పిలుపు మేరకు మంగళవారం వేములవాడ పట్టణ, మండలం పార్టీ నాయకులు నిమ్మశెట్టి విజయ్,గోస్కుల రవి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ధర్నా, రాస్తారోకో, నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ అనీ దానిని చిన్నగా చూపి ప్రజల చెవులో కాంగ్రెస్ నాయకులు పువ్వులు పెడుతున్నారన్నారు.కాళేశ్వరం అంటే మూడు అన్నారం,సుందిళ్ల,మేడిగడ్డ బ్యారేజీలు అనీ దానిలో 15 రిజర్వాయర్లు,21 పంపు హౌస్ లు,19 సబ్ స్టేషన్లు 1531 కిలో మీటర్ల గ్రావిటీ కెనాలు ,240 కిలో మీటర్ల టన్నెల్ సోరంగాలు,540మీటర్ల ఎత్తు రివర్స్ పంపింగ్ ద్వారా 40 లక్షల ఏకరాలకు గత 6 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం సాగునీరు అందించిందన్నారు.ఓకవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అన్నపూర్ణ పంపు హౌజ్ నుండి పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే లిఫ్ట్ ఆన్ చేసి మీడ్ మానేరు ద్వారా అనంతగిరి,కొండ పోచమ్మ,మల్లన్న సాగర్ ద్వారా హైదరాబాద్ కు నీళ్లు తిసుకపోతూన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ద్వారా వేములవాడ నియోజకవర్గం లోని 40 వేల ఏకరాలకు పంపులను ఆన్ చేస్తూ గతంలో నిళ్లిచ్చారనీ ఇప్పుడేమో కాళేశ్వర కూలిందని ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తున్నారని విమర్శించారు.ఇకనైనా కాళేశ్వరంపై కుట్ర చేయడం మానుకోండన్నారు.ప్రజలు చైతన్య వంతులన్ని గమనిస్తున్నారన్నారు.గత ఎన్నికల్లో తప్పుడు ప్రచారం దొంగ హమిలతో అధికారంలోకి ఎలా వచ్చారో నేడు కూడా కాళేశ్వరంలో అవినితి జరిగిందని కెసిఆర్ పై అవినితి మచ్చ వేసి స్థానిక ఎన్నికల్లో లబ్దిపోందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని మండిపడ్డారు.సిబిఐకి అప్పజెప్పడం అంటే రాష్ట్ర ప్రభుత్వం చేతులో ఉన్నా స్వయం ప్రతిపత్తి గల ఏసీబీ లకు కాకుండా కేంద్రంతో కుమ్మక్కై మోడి,రేవేంత్ రెడ్డి చేస్తున్నా కుట్రగా వర్ణించారు.ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేయడంలో భాగమే ఈ రిపేరు చేయకుండా కూలిందని కెసిఆర్ పై అవినితి నెపం వేసి కెసిఆర్ ఆనవాళ్లను చెరిపేయాలని విఫల ప్రయత్నం రేవేంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తరు.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదనీ,తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని, బిజెపి,కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంకు ఆయిన ఖర్చు రూ 94 వేల కోట్లైతే లక్ష కోట్ల అవినితి జరిగిందని విష ప్రచారం చేస్తున్నారన్నారు.తోలి తెలంగాణముఖ్యమంత్రి కేసీఆర్‌పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదనె,లంగాణ నదీ జలాలను ఒక్క రాష్ట్రాలకు తరలించి, కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేననీ, నిన్నటిదాకా సీబీఐపైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజు లోనే మాట ఎందుకు మార్చారన్నారు.దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియ జెప్పాలన్నారు.ఇది ఖచ్చితంగా కాంగ్రెస్, బీజేపీ ఆడుతున్న నాటకమని,కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చిన ఏ ఏజెన్సీకి ఇచ్చిన భయపడేది లేదన్నారు.కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటా మన్నారు.బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్త కాదని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు,మారం కుమార్ సిరిగిరి చందు,జోగిని శంకర్,గోలి మహేష్,శ్రీకాంత్ గౌడ్,ప్రసాద్ రావు,కోండ కనకయ్య,ఎండి ఉమర్,వెంకట్ రెడ్డి,ఆంజత్ పాషా,నరాల దేవేందర్ వాసాల శ్రీనివాస్,సతీష్ రెడ్డి,అనిల్ కుమార్, సందిప్, అసద్,రాకేష్,రఫిక్, శ్రీనివాస్,షాహిద్,పులి రవి పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం



జమ్మికుంట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి): : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సదుద్దేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఎంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని వారు సొంత కాళ్లపై నిలవడానికి వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి ఆర్థికంగా ఎదుగుతున్నారని మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజుల, ఆర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన పనిచేయాలి

### ఏరియా రక్షణాధికారి భానుప్రసాద్



యైటింక్లయిన్ కాలనీ సెప్టెం బర్ 02 (జనంసాక్షి) : ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన పనిచేయాలని ఆర్జీ-3 ఏరి యా రక్షణాధికారి భాను ప్రసాద్ ఉద్యోగులకు సూచిం చారు. మంగళవారం పీఓ రాజశేఖర్ ఆదేశాల మేరకు ఓసీపీ-3 బేస్ వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన రక్షణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మనం పని చేసే ప్రదేశం పరిశుభ్రంగా చూసుకోవాలని, అతి విశ్వాసంతో ఎప్పుడూ పని చేయకూడదని అన్ని జాగ్రత్తలు చూసుకున్న తర్వాతనే పని ప్రారంభించా లన్నారు. మన సంస్థ జీరో ఆమ్స్ తో ముందుకెళ్లాలని ఉన్నత ఉన్నతాధి కారుల ఆకాంక్ష. వారి ఆలోచన మేరకు మనమంతా నడుచుకోవా లన్నా రు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు నక్క రమేష్, ఐఎ న్టి యుసి నాయకులు జక్కుల దామోదర్ రావు, రక్షణ అధికారి ఎస్అండ్‌డీ అధికారి మోహన్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



ముత్తారం సెప్టెంబర్ 02(జనంసాక్షి)మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మండల ,గ్రామ నాయకులతో కలిసి ముత్తారం మండలంలోని కేషన్ పల్లి గ్రామం లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా చేసినటువంటి మహత్తర కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే ఉన్నారన్నారు. అటువంటి మహనుభావులు ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, నాయకులు అల్లం కుమారస్వామి,గాధం శ్రీనివాస్,బుచ్చంరావు, జాగిరి సమ్మయ్య,తాళ్ళపెల్లి కుమార్,కొల విజయ్, మేడగొని సతీష్,బుర్ర కృష్ణ,తాటిపాముల శంకర్,పెరుక దేవేందర్ ,మల్యాల రాజయ్య,పేగుడ కుమార్, రాపెల్లి రాజయ్య జంగపెల్లి సత్యనారాయణ తోపాటు తదితరులు పాల్గొన్నారు



## యురియా వచ్చేదెప్పుడు రైతుల కష్టం తీరేది ఎప్పుడు

ముస్తాబాద్ సెప్టెంబర్ 02 (జనం సాక్షి):రైతు పండించే ఆహారం అందరికీ కావాలి రైతు కష్టం మాత్రం ఎవరికి పట్టదు ఎండ వాన రాత్రి పగలు తేడా లేకుండా నష్టమని తెలిసిన భూమిని నమ్ముకొని బతుకుతున్న రైతు. మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ రైతు అన్నం పెట్టేది రైతే కష్టజీవి అలాంటి రైతును గత నెల రోజుల నుండి ఇబ్బందుల గురిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మండల ంలో యూరియా కొరతా వలన పడిగాపులు కాస్తూ. ముస్తాబాద్ సహకార సంఘం, పోతుగల్ సహకార సంఘం ,ఐకెపి కార్యాల చుట్టు తిరుగుతూ, సోమశిలిపోతున్న రైతులు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వెంటనే రైతులకు యూరియా కొరత తీర్చాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, మాజీ సర్పంచులు నల్ల నరసయ్య, గాంధ్ల సుమతి, ఎండి సర్వర్ పాషా, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, యాది మల్లేష్ యాదవ్, చెవుల మల్లేష్ యాదవ్, రాసమడుగు సంతోష్ రావు,మెంగని మనోహర్, శీలం స్వామి, కూర సావిత్రి, చేరయ్య, కోడి శ్రీనివాస్, తాళ్ల రాజు, దొర గళ్ళ బాలయ్య, మెంగని మెంగని స్వర్ణలత, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## తప్పని యురియా యతిప్పలు



ముస్తాబాద్ సెప్టెంబర్ 02( జనం సాక్షి): ముస్తాబాద్ మండల ంలోని పలు గ్రామాలలో యురియా కొరతతో అన్నదా తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రు. ముస్తాబాద్ సింగిల్ విండో లకు యురియా వచ్చిందని సమాచారం అందితే చాలు అన్ని పనులు పక్కన పెట్టేసి నిద్రాహారాలు మానేసి కార్యాలయా లకు పరుగులు పెడుతున్నారు. అక్కడ గంటలకొద్దీ నిరీక్షిస్తు న్నారు .. చివరలో ఉన్నవారికి నిరాశ ఎదురవుతుంది. టోకెన్ కోసం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు క్యూలైన్లో రైతులు మహిళలు ఉన్నారు. సింగిల్ విండో నుండి నవ జ్యోతి స్కూల్ వరకు లైను ఏర్పడ్డది ఇంత ఇబ్బందులు ఎదుర్కొన్న రైతు లకు మాత్రం యురియా రావడం లేదు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరదలకు గురైన కామారెడ్డి పట్టణం లోని బాధితులకు మంగళవారం నిత్యవసర సరుకులను అందిం చారు. అదేవిధం గా రాజంపేట మండలంతో పాటు వరద ప్రభావానికి గురైన రాజంపేట బాధితులకు నిత్యవసర సరుకులు అందించాలని ఆర్డీవోను ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షం కురిసిన అధిక వర్షాల వలన సంభవించిన వరద ప్రభావానికి గురైన కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా ఇప్పటికే తాత్కాలిక నష్టపరి హారం అందించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దుప్పట్లు, చెద్దర్లు, చీరలు, బియ్యం,,పప్పులు తదితర నిత్యవసర వరుసరకులను అందిస్తున్నామని తెలిపా రు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ ఆధ్వర్యంలో పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 2, (జనంసాక్షి). రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో టీపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం లీగల్ సెల్ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అశోక్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల అశ్విన్, కొండాపురం వెంకట్ రెడ్డి, ధర్మేందర్, కడగండ్ల తిరుపతి, భగవాన్, అన్సర్ ఆలీ, వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ మహేష్ బి. గీతే



రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి). సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాలులు వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మహేష్ బి. గీతే మాట్లాడుతూ సైబర్ సెల్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అన్నారు. అత్యాశకు పోయి మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ నేరానికి గురైనప్పుడు 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సైబర్ సెల్ ఆర్ ఎస్ .ఐ . జువైద్, వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్, కళాశాల నిర్వాహకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

యైటింక్లయిన్ కాలని సెప్టెంబర్ 02 (జనంసాక్షి) : పట్టణములో కాంగ్రెస్ శ్రేణులు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అల్లూరు గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... సామాజిక స్పృహతో.. అభివృద్ధి కాంక్షతో.. ఎదిగిన మహానాయకుడు అర్ధాంతరంగా మరణించడం ఈ సమాజానికి జరిగినటువంటి అతి పెద్ద నష్టమన్నారు. అత్యంత రాజకీయ పరిపక్వతతో కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలతో ఎదిగిన డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ కేవలం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడ ఒక దశ, దిశ, నిర్దేశం చేసే నాయకుడిగా ఉండేవారన్నారు. ఆరోగ్యశ్రీ, 108లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తెలుగు రాష్ట్రాలతోపాటు ఈ దేశానికి మార్గదర్శనం చూయించే నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం సాంకేతిక పరమైనటువంటి విషయాల్లో చాల ముందు చూపు కలిగిన మహానాయకుడిని కోల్పోవడంతో ప్రజలకు తీరని నష్టం వాటిల్లిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులుఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## ధరలు పెంచాలని ఫోటో స్టూడియోలు బంద్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్య అవసర వస్తువులు, ముడి సరుకులు పెరిగినందున ధరలు పెంచాలని మండలం లోని ఫోటో స్టూడియోలు మంగళవారం బంద్ పాటించారు. అనంతరం కొత్త రేట్ల పట్టిక ను స్థానిక కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కొట్టే ప్రసాద్ తో రెట్ల పట్టికను ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని జిరాక్స్ షాపుల్లో ఫోటోలో తీయవద్దని, అన్ని షాపులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి దబ్బెట సంతోష్, కోశాధికారి జంగిలి పోచాలు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సందవేణి నాగరాజు, మాజీ అధ్యక్షులు వడ్లకొండ తిరుపతి, మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్దసారి రమేష్, సభ్యులు వడ్లకొండ సంపత్, గోస్కుల కుమార్,జంగపెల్లి నాగరాజు, రాజకుమార్, సాయి ,శేషీ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రెస్ మీట్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**మాజీ దిగవంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళు లర్పించిన పిసిసి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశాఎట్టిన బిల్లుతో బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుంది.కాళేశ్వరం పై ప్రజాధనాన్ని వేల కోట్లు దుర్వినియోగం చేసిన కేసీఆర్.ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పక్కనా పెట్టి పార్టీ నుండి కవిత, హరీష్ రావు లను ఎవరినైనా ఒకరిని సస్పెండ్ చేయాలి.కాళేశ్వరం అవినీతి పైన అసెంబ్లీలో చర్చ తర్వాత ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరిగేషన్ మినిస్టర్గా ఉన్న హరీష్ రావు అప్పుడు ప్రభుత్వంలో ఉండి అవినీతిపై ఎందుకు మాట్లాడలేరు కవితక్క. వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది వారిని ఆదుకుంటుందన్నారు.

## కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ



**కమ్మర్పల్లి02సెప్టెంబర్( జనం సాక్షి)**పది సంవత్సరల నుండి రేషన్ కార్డుల కొరకు ఎదురు చూసిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి మొదటిసారిగా మంగళవారం రోజున కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఎన్నో కష్టాలు భరించాము రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్తరేషన్ కార్డు మంజూరు చేసి రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని మరొకసారి నిరూపణ అయిందని కొని ఆడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెడ్డబోయిన నరేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చి నిమ్మ రాజేంద్రప్రసాద్,సంపంగి నాగరాజు,పూజారి శేఖర్,సల్లూరి గణేష్, అజారుద్దీన్,గంగారం,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త తల్లి అంత్యక్రియలకు సహాయం



**ఆర్మూర్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**ఆర్మూర్ బిజెపి నాయకులు కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. ఆర్మూర్ పట్టణంలోని అరుంధతి నగర్ కాలనీకి చెందిన బిజెపి కార్యకర్త బొడ్డు సనిత్ (సన్ని) తల్లి మంగళవారం మృతి చెందారు. తల్లి అంత్యక్రియల నిమిత్తం బిజెపి ఆర్మూర్ పట్టణ నాయకులు, కార్యకర్తల సహకారంతో రూ.15 వేలు అందించారు.బీజేపీ పట్టణ అధ్యక్షులు మందుల బాలు, బిజెపి నియోజకవర్గ నాయకులు కంచెట్టి గంగాధర్, బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్,ధ్యాగ ఉదయ్,పోల్కం వేణు,కలిగోట గంగాధర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**కథలాపూర్,సెప్టెంబర్ 2 (జనం సాక్షి )**కథలాపూర్ మండల కేంద్రంలోని మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జనం జేజేలు కొడితే నాయకుడు అవుతారు అదే జనం జీవితాంతం గుర్తుండేలా మంచి పనులు చేస్తే చిరస్మరణీయుడు అవుతాడు అలా జీవితనంతరం కూడా జనం గుర్తుంచుకునే భాగ్యం అతికొద్ది మంది నాయకులకు మాత్రమే దక్కుతుంది అందులో ప్రథమ వరసలో నిలిచే వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విచ్చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు,అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఒక్కొక్కరిగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు, ఇటీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వెలిచాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ధనుంజయ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంబల శంకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి, రమేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, లింగారావు, సత్యనారాయణ, గడ్డం స్వామి రెడ్డి,గడ్డం చిన్నారెడ్డి, అంగ మహేష్, రాములు, ఎండి మొయిద్దీన్,ఎండి రెహాన్, అలాగే మండల గ్రామ స్థాయిలో వివిధ హోదాలు కలిగిన నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 02 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాటి చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న రైతులను బడుగు బలహీన వర్గాలను చూసి చలించి వారి రాష్ట్ర ప్రజల మేలు కోసం పాదయాత్ర చేసి స్వయంగా వారి బాధలు చూసి వారి విన్నపాలు విని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పాదయాత్రలో చేసిన ప్రతి హామీ అమలు చేయాలనే దృఢ సంకల్పంతో మొదటి సంతకం దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత డాక్టర్ వైయస్సార్ .పాద యాత్రలో వైద్యం కోసం ఇబ్బంది పడుతున్న వారిని చూసి వారికోసం ప్రత్యేకంగా ప్రభుత్వం సహాయం చేయాలని ఉచిత వైద్యం అందించాలని నిర్ణయించి రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన ఘనుడు వైయస్సార్ అని కొనియాడారు అలాగే పల్లెల్లో ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలి వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచాలి అని 104 అంబులెన్స్ సర్వీస్ ను పెట్టారు మరియు రాష్ట్రంలో ఎక్కడ ఇబ్బంది జరిగిన వెంటనే అంబులెన్స్ రావాలని 108 ను ప్రవేశ పెట్టారు. పేద బడుగు బలహీన వర్గాలు పెద్ద పెద్ద చదువులు చదవాలంటే వారికి ఒక కలగా మాత్రమే ఉండేది ప్రతి పేద విద్యార్థి పెద్ద చదువులు చదవాలి అనే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి ఈనాడు హైదరాబాద్ ఐటి రంగం ఇంత డెవలప్ కావడానికి కారకుడయ్యాడు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి సొంత కాళ్లపై నిలబడేలా చేశారు, ఈరోజు భౌతికంగాపథకంలో ఆయన సజీవంగా ఇప్పటికీ ప్రతి తెలుగు వాడి గుండెల్లో ఉన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ విద్యా ర్థి విభాగం మహిళా కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 02 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 4 న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇట్టి ఉద్యోగ మేళాకు ముతూట్ మనీ, బ్లింకిట్ కంపెనీల వారు ఈ క్రింది ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతారని అన్నారు. సేల్స్ మేనేజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, పికర్ %౭% పాకర్ ఉద్యోగాలు ఉన్నాయని, ఈ ఉద్యోగాలకు ఏదయినా డిగ్రీ, ఎంబీఏ, ఇంటర్, 10వ తరగతి విద్యార్హత అని తెలిపారు. నిజామాబాద్ మరియు జిల్లా వ్యాప్తంగా, మరియు తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉద్యగం చేయాలని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం , శివాజీ నగర్, నిజామాబాద్ నందు ఈనెల 4న ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం లోపల పాల్గొనాలని అన్నారు. ఇతర వివరాలకు 9959456793, 9948748428, 6305 743423 ఫోన్ ద్వారా సంప్రదించాలని, అభ్యర్థులు తమ రెస్యూమ్, బయో డేటా, ఆదార్ కార్డు, ఎస్ఎస్సీ మెమో, ఫోటో తప్పకుండా తీసుకురావాలన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ ప్రారంభం



**రుద్రంగి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక మహిళ భవనంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫర్టిలైజర్ ను స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ వారు ఆర్థికంగా ఎదగడానికి అనేక యూనిట్లను ప్రభుత్వం నుండి మంజూరు చేస్తుందని అందులో భాగంగా రుద్రంగిలో మహిళా సంఘ సభ్యులకు ఫర్టిలైజర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దాని ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సూపర్వైజర్ వెంకటలక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ ప్రతిష్ట తగ్గించేందుకే కాంగ్రెస్ కుట్ర

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం, రాస్తారోకో



**ఆర్మూర్, సెప్టెంబర్ 2 ( జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆర్మూర్ పట్టణంలోని కెనాల్ బ్రిడ్జి వద్ద మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై కాలేశ్వరం పేరుతో సిబిఐ ఎంక్వయిరీ చేయించడం సిగ్గుచేటు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్ట దెబ్బతీసేందుకే కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని చెప్పారు.సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరయం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి రవి,పోల సుధాకర్,బిఆర్ఎస్ నాయకులు నచ్చు చిన్నరెడ్డి,జిజి రామ్,సత్యం,అగ్గు క్రాంతి,గుంజల పృద్వి,హాజీమ్,లతీఫ్ ,హర్షద్, మహమ్మద్ శైఫ్,రహ్మాద్ఇందారపు విజయ్,నడుకూడ నాగరాజు ,సాంబాడి ఆనంద్,లింబాద్రి లు పాల్గొన్నారు.

## నందిపేటలో...

భారత రాష్ట్ర సమితి నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ ఆధ్వర్యంలో సిబిఐ పేరుతో మాజీ సీఎం కెసిఆర్ ను వేధింపులకు గురి చేయాలన్న కక్షతో చేస్తున్న దమన కాండను నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాలేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను సరిదిద్ది కారకులైన వారిపై చర్యలు తీసుకోవాల్సింది.కానీ రాజకీయ కక్షతో మాజీ సీఎం కేసీఆర్ పై సిబిఐ ఎంక్వయిరీ చేయించడం తగదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును జల సమాధి చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడుతో లోపాయికారి ఒప్పందంలో భాగంగా ఈ కుట్రని అభివర్ణించారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు,జిల్లా మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు వెల్మల్ రాజన్న,మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్,మాజీ ఉప సర్పంచ్ భరత్ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, రాము,భూమేష్,శ్రీనివాస్,సతీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రటి మోహన్,దారం సురేష్ తాటికాయల సుభాష్, రామారావు, గణేష్,వార్డు మెంబర్ సాయిలు,నాని,పాష,దుబాయ్ శీను, పెద్దన్న బుక్క సాగర్,యూత్ నాయకులు అశోక్, నరేష్,నవీన్, శేఖర్ ,అజయ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ 16 వ వర్ధంతి



**ఆర్మూర్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరామిరెడ్డి,జిమ్మి రవి,మర్కస్ కమిటీ అధ్యక్షుడు మహమూద్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ, గిరి,హబీబ్,వాసు,టౌన్ యూత్ ప్రెసిడెంట్ విజయ అగర్వాల్, నటరాజ్, మట్టల శ్రావణ్,భూపేందర్,చిట్టి రెడ్డి,పిసి.పింజ అభినవ్ ,మోసిన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**బోయిన్ పల్లి సెప్టెంబర్ 02 (జనం సాక్షి)** బోయినపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాబు, నాగుల వంశీ, కౌడ గాని వెంకటేష్ ,సంభ ములు, ఏనుగుల అనిల్ ఏనుగుల ప్రశాంత్ తదితరులు ఉన్నారు



## సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 02 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్లో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పై ఫిర్యాదు చేయడం జరిగి ంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వా క్యాలు చేసి, దుర్భాషలాడీ, ఇరు వర్గ మధ్య రెచ్చగొట్టే వాక్యాలు మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి పై పిర్యాదు చేశారు .ప్రజలతో మమేకమై ప్రజా పాలన అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడితే చట్ట పరమైన చర్యలు తప్పవు. అభివృద్ధికి సహకరించాలి కోరారు ఏళ్ల బాల్ రెడ్డి ఈ కార్యక్ర మంలో ముస్తాబాద్మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పేదల పెన్నిధి వై ఎస్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 02 (జనం సాక్షి) :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నాయకుడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల పెన్నిధి అని కిసాన్ కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి శనిగరం కిషన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోర గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్,, వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాకోర జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఎస్ఎస్సి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పిట్ల సాయిలు, పాక్స్ డైరెక్టర్ కెంపుల సాయిలు, బోడోల్ల పెద్ద సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి ఒడ్డె సాయిలు, గ్రామ ఉపా ధ్యక్షులు గుట్టమీది ధత్తు, గుండ్ల ధత్తు, ఒడ్డె లక్ష్మణ్, వంజరి ధత్తు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ పేరు మీద మొక్కలు నాటుదాం



**రాయికల్ సెప్టెంబర్ 2(జనం సాక్షి):**అమ్మ పేరు మీద మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని పలువురు అన్నారు.మంగళవారం రాయికల్ మండల వ్యాప్తంగా అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.కాగా మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటే (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... సమాజంలో అమ్మ అంటే అందరికీ గౌరవమని,ఇలాంటి అమ్మ పేరుతో నాటిన మొక్కను అంతే గౌరవంగా పెంచితే అది వృక్షమై కొన్ని తరాలకు నీడ గాలిని అందిస్తుందని, పండ్ల మొక్క అయితే పండ్లతో కడుపు నింపుతుందని, మనిషి జీవితంలో అమ్మ మాదిరిగానే ప్రతి అవసరాన్ని తీర్చే మొక్కకు అమ్మకిచ్చినంత గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,ఉపాధ్యాయులు హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ప్రశాంత్, నాయకులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం,ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుతో బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేసింది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**బీసీ బిల్లుతో బడుగు బలహీన వర్గాలకు ఎంతో వేల్చేస్తుందని పిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి లో విలేకరులతో మాట్లాడారు. వరద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచివారిని ఆదుకుంటుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం అవినీతి జరిగిందని అందుకే సిబిఐ విచారణ ప్రభుత్వం కోరడం జరిగింది అన్నారు. బీ ఆర్ఎస్ లో అంతర్గత కొమ్ములాటలు సాగుతున్నాయని కవిత హరీష్ రావు పై ఆరోపణలు చేయడం నిదర్శనం అన్నారు. అవినీతి జరిగినట్లు కవిత వెల్లడించిందని ప్రజలందరూ గ్రహించారని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన బిల్లుతో బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుం ది.కాళేశ్వరం పై ప్రజాధనాన్ని వేల కోట్లు దుర్వినియోగం చేసిన కేసీఆర్.ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పక్కనా పెట్టి పార్టీ నుండి కవిత, హరీష్ రావు లను ఎవరినైనా ఒకరిని సస్పెండ్ చేయాలి.కాళేశ్వరం అవినీతి పైన అసెంబ్లీలో చర్చ తర్వాత ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరిగే షన్ మినిస్టర్గా ఉన్న హరీష్ రావు అప్పుడు ప్రభుత్వంలో ఉండి అవినీతిపై ఎందుకువీ మాట్లా డలేరు కవితక్క.వరద బాధితులకుకాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది వారిని ఆదుకుంటుందన్నారు.

## దివంగత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ లో ఈరోజు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకల్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రస్థానం మొదలుపెట్టి రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షుడిగా 2004లో సీఎం గా పదవులు చేపట్టిన మహానుభావుడని కొనియాడారు. పిజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేదలను, విద్యార్థులను ఆదుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు, సూరదేవరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో అశోక్‌గౌడ్ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక 36వ డివిజన్ గాంధీనగర్ ఎండ హెచ్‌డబ్ల్యుఏస్ అనాథ ఆశ్రమంలోవారి జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు.రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా కొప్పుల శంకర్ కేక్‌కట్ చేసి ఆశ్రమంలోని అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర లీగల్ సెల్ విభాగానికి పొన్నం అశోక్‌గౌడ్ చేస్తున్న సేవలను గుర్తు చేశారు.రాబోయే కాలంలో మరిన్ని పదవులను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ఏజీపీ ముష్కే రవికుమార్, సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఉమర్, పాత శేఖర్, తాజుద్దీన్‌బాబా, గొట్టే నరేష్,36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల డివిజన్ అధ్యక్షులు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ జారీ చేసిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ అరుణశ్రీ



**గోదావరిఖని, జనంసాక్షి :**లైసెన్స్ జారీ చేసిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే మల వ్యర్థాలను తరలించే పని అప్పగించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అండ్ రామగు ఒడం నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్‌ఎసి) జె.అరుణశ్రీ ప్రజలను కోరారు.మల్కాపూర్ శివారులో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు మలవ్యర్థాలను తరలించడానికి ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థతో పాటు పరిసర గ్రామాల్లో సుమారు పదిహేడు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు పని చేస్తున్నట్టు గుర్తించామని తెలిపారు.అయితే ఈ వాహనాలు మలవ్యర్థాలను సేకరించి రీసైకిలింగ్ చేయడానికై ప్లాంట్‌కు తరలించడంలేదని గుర్తించడం జరిగిందని అన్నారు.ప్రజలు సహకరించి రామగుండం నగరపాలక సంస్థ లైసెన్స్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే మలవ్యర్థాలను తరలించే పని అప్పగించడం ద్వారా ఫీకల్‌స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పూర్తిస్థాయిలో పనిచేసే అవకాశం ఉంటుందని అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఫైవ్‌ఇంక్ లైన్ ప్రాంతంలోని ప్రజా మరుగు దొడ్డి ఆవరణ శుభ్రం చేయించారు. అలాగే క్లీన్‌లీనెస్ టార్గెట్ యూనిట్ కింద గుర్తించిన రెయిన్‌బో పాఠశాల ప్రాంతలోని చెత్తకుప్పలను తొలగించారు.నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం,సంపత్, ఎన్విరాన్‌మె ంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్ లు, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలు బిఆర్ఎస్ పై కుట్ర పన్నుతున్నాయి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి )**సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాళే శ్వరం ప్రాజెక్టుపై సిబిఐ దర్యాప్తును వ్యతిరేకిస్తూ బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షులు తోట ఆగయ్య మాట్లా డుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో అక్రమాలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ బిజెపిలు కలిసి మాజీ సీఎం కేసీఆర్ కుట్ర పన్నుతున్నాయని ఇప్పటికి కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో 10 లక్షల క్యూసెక్కుల నీరు ఉందని అన్నారు. కేసీఆర్ పై అవినీతి ముద్ర వేసేందుకు పి,సి,ఘోస్ కమిషన్ వేసి దర్యాప్తు చేపడుతుందని ఇది కుట్రపూరితంగా వేసిందని దాన్ని వ్యతిరేకిస్తు న్నామన్నారు. లక్ష కోట్ల ప్రాజెక్టులో 20వేల కోట్లు మాత్రమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు ఖర్చు చేశారని ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతున్నారని ఇంకా 80వేల కోట్ల రూపాయలు సద్వినియోగం అయినట్లే కదా అన్నారు. అలాగే 2వందల నుండి 400 కోట్ల వరకు రిపేర్ కు ఖర్చు అవుతుందని చెప్పిన ఉత్తంకుమార్ రెడ్డి లక్ష ఇరవై వేల కోట్ల వరి ధాన్యాన్ని ఎలా పండించారని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కేసీఆర్ పై హరీష్ రావులపై కుట్ర పన్నుతున్నారని ఎన్ని కుట్రలు పన్నిన కేసీఆర్ కు ఎదుర్కొనే దమ్ముందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో చీటీ నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, సుంకపాక మనోజ్, శ్రీనివాస్, తుమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన అమ్దాపూర్ గ్రామస్తులు

**బోధన్, సెప్టెంబర్ 2 ( జనంసాక్షి ) :** భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్టం అందించాలని కోరుతూ మంగళవారం బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామస్తులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిశారు. భారీ వర్షాలు, వరద నీటి వలన బెల్లాల్ చెరువు బ్యాక్ వాటర్ వలన అమ్దాపూర్, సంగం ,గోవూర్ శివారులోని పొలాలు సుమారు 400 ఎకరాలు మునిగిపోతున్నాయని ఇలా ప్రతి వర్షాకాలం జరుగుతుందని అయితే రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించడంతో పాటు బెల్లాల్ చెరువు బ్యాక్ వాటర్ వలన పొలాలు మునగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా మెయిన్ రోడ్ నుండి పాత గ్రామం వరకు బీటీ రోడ్డు కొరకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబందిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు

### ప్రారంభించిన మండల విద్యాధికారి

**మేడిపెల్లి,సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**బీమారం మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను మండల విద్యాధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి మండల కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గుండోజి వెంకటరమణ తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులు మంచి క్రమశిక్షణతో క్రీడా స్ఫూర్తితో ఆటల పాల్గొని జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మండలానికి మంచి పేరు వచ్చేలా ప్రతిభ చూపించాలని ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే పోటీలను స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రేపు బుధవారం బాలికలకు సంబంధించిన క్రీడ పోటీలు జరగనున్నాయి. ఈ క్రీడా పోటీలు పాఠశాలల క్రీడా సమైక్య కార్యదర్శి తిరుమలేశ్, కిషోర్ , ముత్యాల ప్రశాంత్ లు నిర్వహించారు.

## జీతాల కోసం మండల పరిషత్

### కార్యాలయం ముందు నిరసన



**ముస్తాబాద్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని 22 గ్రామపంచాయతీ సపాయి కార్మికులు ప్రభుత్వం నుండి జీతాలు ఇవ్వడం లేదని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రం అందించారు. మండల సపాయి కార్మికుల అధ్యక్షులు లోకిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన మా బతుకులు మారుస్తలేరు మా గురించి పట్టించుకోవడం లేదు. వెట్టి చాకిరి చేయించుకుని మమ్ములను గాలికి వదిలేస్తున్నారు. పనిచేస్తున్నాయి సపాయి కార్మికులు . పంచాయతీ సిబ్బంది జీతాలు ప్రభుత్వం చెల్లించాలి. గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు ఇవ్వాలి. పంచాయతీ సిబ్బందిని కూడా 2వ పిఆరి సీ పరిధిలోనికీ తీసుకురావాలి. జీవో నెంబర్ 51,ని సవరించాలి. కారోబార్ ను బిల్ కలెక్టర్గా ప్రమోషన్ ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి ఐదు లక్షల బీమా అందించాలి. ప్రభుత్వంని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజు, కిషన్, విజయ,భారతమ్మ, అశోకు, పలాటి బాబు, బడుగు బిక్షపతి, వివిధ గ్రామాల సపాయి కార్మికులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

## డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసుల ఆందోళన

**గంభీరావుపేట సెప్టెంబర్ 02 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగెల గూడెం కాలనీలోని ఆరవ వార్డులో డ్రైనేజీ లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని నిరసన వ్యక్తం చేశారు. వర్షం కురిసినప్పుడల్లా డ్రైనేజీ నీరు ఇండ్లలోకి వచ్చి దుర్గంధం వేదజల్లు తోందని దీంతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో శనిగాలకు నరేష్, మహేందర్ లక్ష్మి ఇందిరా స్నేహ లత తదితర కాలనీవాసులు ఉన్నారు.

## రుద్రంగి లో మాజీ ముఖ్యమంత్రి

### వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**రుద్రంగి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి మాట్లాడుతూ... వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని, ఆయన ఆశయాలను నేటి ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రే మనోహర్, తర్రె లింగం, ఎర్రం గంగ నరసయ్య, సామ మోహన్ రెడ్డి, సుర యాదయ్య, గడ్డం స్వామి, పల్లి గంగాధర్, కేసిరెడ్డి నర్సారెడ్డి, మోతే నరసయ్య, ఇప్ప మహేష్, వడ్ల నారాయణ, అంగల మల్లేశం, అక్కనపల్లి శ్రీనివాస్, ఎర్రం రాజలింగం, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల శ్రీనివాస్ కట్కూరి దాసు మహిపాల్ తదితరులు ఉన్నారు.

## కమాన్ పూర్‌లో ఘనంగా వైఎస్

### రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, దివంగిత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ..ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, అభయహస్తం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 02 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్నూరు కాపు కుల బాంధవుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ సభ్యత్వం మున్నూరు కాపు కుల బాంధవులు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని, దీనివల్ల రాష్ట్రంలో కాపుల సంఖ్య తేలిపోతుందని, దానివల్ల మనకు వచ్చే శాతం తెలిసిపోయి మన హక్కుల కొరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపుజిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షులు ధూమాల శ్రీకాంత్ పటేల్, కల్లూరి రాజు, ప్రెస్ తోట శంకరన్న పటేల్, ఎర్రం ఎల్లన్న పటేల్, ఇప్ప పూల రాజు పటేల్, ఇప్ప పూల లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.





## పాఠశాలను సందర్శించిన అధికారులు!

**రాయికల్ సెప్టెంబర్2 (జనం సాక్షి):**
రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల పరిసరాలను ఎంపిడివో చిరంజీవి, ఎంఈవో శ్రీపతి రాఘవులు మంగళవారం పరిశీలించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో పాఠశాల ఆవరణలోకి నీరు చేరి బురద అవుతుందని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి అధికారులకు వివరించారు.గ్రామంలో నుంచి పాఠశాల మైదానంలోకి వర్షపు నీరు వచ్చి. నిలుస్తోందని చెప్పారు. పాఠశాల ఆవరణలో తహసీల్దార్ మొక్కలు నాటి, పరిశుభ్రత పనులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను ఎంఈవో పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు.

## వీణవంక లో వినాయక మండపాలను కరీంనగర్ బాంబు డిస్పోజల్ టీం చేత తనిఖీలు

### ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
వీణవంక మండలంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు,బాంబు డిస్పోజల్ టీం వీణవంక పోలీసుల సహకారంతో మండలంలోని ఆయా గణపతి మండపాలలో ముందు జాగ్రత్త చర్యలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో బాంబులు,ప్రేలుడు పదార్థాలు,అనుమానాస్పద వస్తువుల కోసం అన్వేషించారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ ఆవుల తిరుపతి, బాంబు డిస్పోజల్ టీం సభ్యులు,తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అమర్చంద్ కళ్యాణ మండపంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అలింకో శిబిరం

పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో అలింకో శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు (సి డబ్ల్యూ ఎస్ ఎన్) హాజరై, అర్హులైన వారికి అంచనాలు (అసెస్మెంట్) పూర్తయ్యాయి. శిబిరం రేపటితో కొనసాగనుంది. అర్హులైన విద్యార్థులు తమ ధృవపత్రాలతో తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు సూచించారు. జిల్లా విద్యాధికారి మాధవి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ప్రత్యేక విద్యార్థి వీలైనంత త్వరగా అవసరమైన ధృవపత్రాలను సమర్పించి, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ కవిత, అలింకో వైద్యులు, వివిధ వైద్య శాఖల నుంచి వచ్చిన వైద్యులు, ఐఈఆర్పీలు, ప్రత్యేక అవసరాలు కల విద్యార్థులు సి డబ్ల్యూ ఎస్ ఎన్ ఐ తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) నందు ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సదాశివ నగర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
కళాశాలయందు ,తెలుగు, స్టాటిస్టిక్స్ ,కామర్స్, కంప్యూటర్ సైన్స్ ,కెమిస్ట్రీ సబ్జెక్ట్ లో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కావున అర్హతలు , అనుభవం కల్గిన మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ 4 వ తేదీ రోజు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు కళాశాల కు 10:00 గంటలకు వచ్చి డెమో మరియు ఇంటర్వ్యూ కి హాజరు కావల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి ఒక ప్రకటన లో తెలిపారు.

## గణేష్ నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

### సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :
గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణం లో సంస్కృతి సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని సిఐ సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గణేష్ విగ్రహాలు వెళ్లే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ఎస్సైలు శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పెర్క అమూల్య పది లో ఫస్ట్

### - రూ .4200 ప్రోత్సాహకం అందజేత

పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :
మండలం లోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి (2024- 25) పెర్క అమూల్య క్లాస్ ఫస్ట్ మార్కులు సాధించారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎర్రోజుల చక్రపాణి 3వేలు,రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు చెరుకు మహేందరరెడ్డి 12 వందలు నగదు ప్రోత్సాహకంగా అందించారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయకుడి నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### - పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ

**పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**



పెద్దపల్లి పట్టణం లోని ఎంబి గార్డెన్ లో మంగళవారం పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండప నిర్వాహకులతో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా,వినాయక నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ కే ప్రవీణ్ కుమార్,ఎస్ఐలు లక్ష్మణ్ రావు, నరేష్,సిబ్బంది, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం ఏకరాకు 50,000 ఇవ్వాలి

**సదాశివ నగర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**



భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ నీలంచిన్నరాజులు గారు మరియు వారితో పాటు సదాశివ నగర్ మండల నాయకుల బృందం గత నాలుగు రోజుల క్రితం కామారెడ్డి జిల్లాలో అధిక వర్షం కురవడంతో జిల్లాలోని అనేక గ్రామాలలో పెద్ద మొత్తంలో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరిగినది. ఈరోజు యెల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివ నగర్ , ధర్మారావుపేట గ్రామాలలో పర్యటించి పంట నష్టంను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగినది. ఈ సందర్భంగా నీలం రాజులు గారు జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడడం జరిగింది .రైతులకు వంట నష్టంను ఎకరాకు 50 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకమును ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయినారు అని అన్నారు .ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు .ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో రైతులకు మరియు కౌలు రైతుల వద్దకు వ్యవసాయ అధికారులను పంపించి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని రైతు వారిగా అంచనా వేసి ఈ ప్రభుత్వానికి నివేదిక అందించాలని, అలాగే నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వము నష్టపరిహారాన్ని చెల్లించాలని ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి గడిగే రవీందర్ రావు ,మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహిపాల్ యాదవ్, జిల్లా నాయకులు గంగారెడ్డి ,సాయిలు మండలం నాయకులు జైపాల్ రెడ్డి ,కిషన్, అనిల్ రెడ్డి, సత్యము రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంగన్న ,రమేష్ రెడ్డి, కటిక రమేష్ ,అవినాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లి మజీద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 10 నిమిషాలు మౌనం పాటించి వైఎస్సార్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మండుటెండలను లెక్కచేయకుండా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ గ్రామ గ్రామాన పేద బడుగు బలహీన వర్గాల అవసరాలను గుర్తించి పార్టీని అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నెత్తెట్ల కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నదీమ్, నల్లగొండ కుమార్, ఫణీంద్ర, భూపతి, కళ్యాణ్, గంగుల రాకేష్, అడప సంతోష్, కళ్యాణ్, నక్క సంతోష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ సుల్తానాబాద్ లో వినాయకుని వద్దనిత్య ప్రసాద అన్న వితరణ కార్యక్రమం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జూపల్లి తిరుమల్ రావు దంపతులు నిర్వహించినారు. దాదాపు 500మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, జూలూరి అశోక్, దీకొండ భూమేష్ కుమార్,ఏరవెల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, కట్ల సంపత్,కోడూరి వెంకటేశం,పూసల రామకృష్ణ ,పిట్టల వెంకన్న, ఆడెపు పాండురంగ, రాయిల్ల నవీన్, తాటిపల్లి రాజు మరియు ఉత్సవ సభ్యులు పురం హరికిషన్, బొల్లం అశోక్, పుసాల కృష్ణచారి, గుర్రాల శంకరయ్య, కోడూరి సతీష్, పడాల శ్రీరాములు, రెడ్డి సమ్మయ్య, మెరుగు సంపత్,అనంతుల యాదగిరి, మురళి, శ్రీనివాస్,సత్యం, బాపురావు, మెరుగు రవి పాల్గొన్నారు.



## వై ఎస్ ఆర్ 16 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**పిట్లం సెప్టెంబర్ 02(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు జంబిగా హన్మండ్లు మాట్లాడుతూ ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు ,108 వాహన సేవలు, సంక్షేమ పథకాల రూపంలో ఆయన అందరి గుండెల్లో చిరస్థానియాగా ఉన్నాడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, నజీర్, ఇమ్రాజ్,అశోక్, మోయిన్, బాలరాజ్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎంఐఎం పార్టీ నాయకుల బాసట



**బోధన్, సెప్టెంబర్ 2 ( జనంసాక్షి ) :**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నిరాశ్రయులుగా మారిన పలు కుటుంబాలకు ఎంఐఎం పార్టీ నాయకులు బాసటగా నిలిచారు. మంగళవారం సాలూర మండలంలోని హంగర్గ, రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామాల్లో సుమారు 200 కుటుంబాలకు రేషన్ కిట్లను అందజేశారు. వర్షాల కారణంగా ఇల్లు సైతం నీటిలో మునిగిపోయి నిత్యవసరలకు ఇబ్బందిగా మారిన కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబాలకు ఎంఐఎం బోధన్ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ అలీ తన స్వంత ఖర్చులతో ఈ రేషన్ కిట్లను అందజేశారు. రేషన్ కిట్లు పొందిన ప్రజలు ఈ సహాయమందడంపై హర్షం వ్యక్తం చేసి, మీర్ ఇలియాజ్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అబ్దుల్ సమీ, పట్టణ కమిటీ నాయకులు హాజీ బిల్డర్ అబ్దుల్ రషీద్ రహమత్ ఖాన్ మత పెద్ద ఆబేద్ పారుఖీ తోపాటు ఆయా గ్రామాల పెద్దలు ఉన్నారు.

## అక్రమంగా మానేరు వాగు నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
వీణవంక మండలంలోని కొండపాక మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.వీణవంక మండలంలోని కొండపాక మానేరు వాగు నుండి మంగళవారం రోజున అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపునకు ప్రభుత్వ అనుమతి పత్రాలు అడిగాగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తుండటంతో ఇట్టి ట్రాక్టర్లను పట్టుకుని స్థానిక పోలీసస్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.ఇట్టి రెండు ట్రాక్టర్ల యజమానులు సల్వాల రజనీకాంత్, సల్వాల అశోక్,సల్వాల సమ్మయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ వీణవంక మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే అట్టి ట్రాక్టర్ల యజమానులపై చట్టరీత్యా చర్య తీసుకుంటానని అన్నారు.ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి ట్రాక్టర్ల సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతానని వారు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడి అరెస్ట్ కారు స్వాదినం

### వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ మధ్యప్రదేశ్ దొంగ రాజస్థాన్ నెంబర్ ప్లేట్ వాహనంతో జిల్లా లో దొంగతనాలు

### అంతరాష్ట్ర దొంగల ముఠా సబ్యుడి అరెస్ట్ , రిమాండ్ కు తరలింపు..



**సదాశివ నగర్ (జనంసాక్షి):** నేరానికి వాడిన కారు స్వాధీనం జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర వెల్లడించారు.మర్కల్ గ్రామానికి చెందిన గుండ్రెడ్డి గంగాధర్ తన అత్తగారు పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళగా, ప్రతిరోజూ తన భార్య అత్తగారి ఇల్లును పరిశీలించేది. 2025 జూలై 19 న ఉదయం వెళ్లి చూసేసరికి గేటు, ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువా విరగగొట్టి అందులోని రెండు తులాల బంగారు చైన్ ను మరియు రూ. 25,000 నగదు దొంగిలించబడినట్లు ఫిర్యాదుదారు పిటిషన్ ఇచ్చారు. ఆదేవిధముగా అదే గ్రామానికి చెందిన గుర్రపు మహేష్ తన పాత ఇంటిలో కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా, 2025 జూలై 18 న షాపు మూసి ఇంటికి వెళ్లి, 2025 జూలై 19 న ఉదయం వచ్చి చూసేసరికి షాపు తాళం పగలగొట్టి, కౌంటర్ నుండి రూ. 12,000 నగదు మరియు రెండో గదిలోని బీరువా నుండి రెండు తులాల పుస్తెలతాడు, మూడు జతల వెండి పట్టగొలుసులు దొంగిలించబడినట్లు మరో ఫిర్యాదు కూడా వచ్చింది. ఈ సంఘటనలపై సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సీసీటీవీ కేమరాల ద్వారా అనుమానిత వ్యక్తుల కదలికలను పరిశీలించినారు.ఈ క్రమంలో నేడు తేదీ 2025 సెప్టెంబర్ 2 న నమ్మదగిన సమాచారం మేరకు కల్వరాల స్టేజ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు గమనించి ఒక వ్యక్తి తన కారును వెనక్కి తిప్పుకొని పారిపోవడానికి ప్రయత్నించాడు. కానీ పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా అతని పేరు సికిందర్ సొన్వాల్ దర్బార్ తండ్రి సొన్వాల్,38 కులం బాచడా, వృత్తి : వ్యవసాయం మరియు డ్రైవింగ్, నివాసం : బారడియా గ్రామము, మనసా తాలూకా, నిముచి జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం కలదు.తేదీ 2025 జూలై 18 నాడు రాత్రి 9 మంది వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి కామారెడ్డి జిల్లా పరిధిలో దొంగతనాలకు పాల్పడినాడని తిరిగి మరలా దొంగతనాలు చేయడానికి అనుకూలముగా ఉండే స్థలములను రెక్కి చేయడానికి రాగా మన పోలీసువారు పట్టుకున్నారు. విచారణలో తెలిసింది, సికిందర్ సొన్వాల్ దర్బార్ అతని స్నేహితులు సంజు, విశాల్, అభిషేక్, ఫ్యూస్, అనిల్, ఉమేశ్ భాయ్, గోవింద భాయ్ లతో కలిసి ఒక (9) మంది సభ్యుల ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పుడుతున్నట్లు తెలిపాడు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన RJ-27-UC-2116 ఎర్టిగా కారు ను కొనుగోలు ఇట్టి దొంగతనాలకు ఉపయోగిస్తున్నట్లు తెలిపాడు. ఎవరైనా వీరు నేరాలు చేయు సమయములో అడ్డుపడినట్లయితే కత్తులు, రాడ్లు చూపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అవసరమయితే వారి ప్రాణాలకు హాని చేసి దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు.నిందుతుని వివరాలు సికిందర్ సొన్వాల్ దర్బార్ తండ్రి సొన్వాల్,38 కులం బాచడా, వృత్తి వ్యవసాయం మరియు డ్రైవింగ్, నివాసం : బారడియా గ్రామము, మనసా తాలూకా, నిముచి జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం మిగిలిన దొంగలను కూడా అతి త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.నిందితుడిని వద్ద నుండి స్వాదీన పరచుకున్నవి.నిందితుడు వాడిన స్మార్ట్‌ఫోన్ ఎర్టిగాకారు,కత్తి. టార్చ్ లైట్ కట్టింగ్ ప్లేయర్ 2,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, ఎస్సైలు పుష్పరాజ్, సిసిఎస్ ఉస్మాన్, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిసిఎస్ కానిస్టేబులు శ్రీనివాసు, లక్ష్మీకాంత్, మైసయ్య, శ్రావణ్ మరియు సదాశివ నగర్ క్రైమ్ పార్టీకి చెందిన రవిని జిల్లా ఎస్పీ అభినందించారు..



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు..అన్నదాన కార్యక్రమాలు..

**గంభీరావుపేట సెప్టెంబర్02( జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ,అత్యంత ఆధ్యాత్మిక, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా సంఘ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు డెకరేషన్ క్లాత్‌లతో దేవాలయ వాతావరణాన్ని తలపించేలా అందంగా తీర్చిదిద్దారు.మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు. ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని, క్షేమసమృద్ధులు కలుగాలని కోరుకున్నారు. ఉత్సవ వేదికపై భక్తుల హర్షోల్లాసాలతో మంత్రోచ్ఛారణలు, మంగళ హారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు , అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు,,భక్తులు ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# వసూల్ రాజా..!

## కాంగ్రెస్ నాయకుడి వద్దనే కమిషన్ వసూలు చేసిన కాంగ్రెస్ నేత (కాంట్రాక్టర్)..?

**మంథని, (జనంసాక్షి) :**



ఓ వర్క్ కాంట్రాక్టు విషయంలో టెండర్ నుంచి తప్పుకోవడం కోసం ఏకంగా ఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ప్రజాప్రతినిధి వద్దనే అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన బడా నాయకుడిగా చెప్పుకునే కాంట్రాక్టర్ ఏకంగా 30 వేలు కమిషన్ కింద వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది..!. మంథని డివిజన్ లోని ఓ మండలంలోని ఒక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం డిఎంఎఫ్టి నిధుల కింద 10 లక్షలు మంజూరు చేయగా.. అదే గ్రామానికి చెందిన సదరు మాజీ ప్రజా ప్రతినిధి తన బంధువు పేరిట టెండర్ దాఖలు చేశారు. దీనికి పోటీగా సదరు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కం కాంట్రాక్టర్ సైతం టెండర్ దాఖలు చేశాడు. మంథని డివిజన్ లోని ఆ మండలంలో డిఎంఎఫ్టి వర్కులు అన్ని తననే (సార్) చేసుకుమ్మన్నాడని చెప్పి బురిడీ కొట్టించి ఈ టెండర్ నుంచి తప్పుకోవడం కోసం అక్షరాల 30,000 వసూలు చేయడం మంథని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది..!. మరి అధిష్టానం నిజంగానే అన్ని వర్కులు తనని చేసుకో మన్నారా..?, లేక ఆ నాయకుడు కం కాంట్రాక్టర్ అధిష్టానం పేరు చెప్పి స్థానిక కాంగ్రెస్ నాయకులను తప్పుదారి పట్టిస్తున్నాడా..? అన్నది ప్రశ్నార్థ కంగా మారింది.మరి అధిష్టానం ఈ ఘటనపై ఎలా స్పందిస్తుందో చూడాలి..!



## ఘనంగా జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2,( జనం సాక్షి )
మండలం లోని ఎర్ధండి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, బి ఆర్ ఎస్ నాయకులు బట్టు రాజశేఖర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కోయించి, మిఠాయి లు పంచుకున్నారు. పార్టీ లో ఉన్నత పదువులు చేపట్టాలని అన్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు జగన్ రావు, ఎలల దశరథం, నేమోరి సత్యనారాయణ, రెబ్బస్ సాగర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదమూడు మంది పేకాటరాయళ్ళ అరెస్ట్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 02 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో పదమూడు మంది పేకాటరాయళ్ళను అరెస్ట్ చేసినట్లు బీర్కూర్ ఎస్ ఐ పోరెడ్డి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోమవారం రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో బీర్కూర్ గ్రామంలోని గోసంగి సంఘం లో పేకాటరాయుళ్ళు పేకాట ఆడుతున్నారన్న సమాచారం వచ్చిందని, దీంతో పేకాట స్థావరం పై తమ పోలీస్ సిబ్బందితో దాడి చేశామని అన్నారు. ఈ దాడిలో పదమూడు మంది పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడం జరిగిందని, వారిని వెంటనే అదుపులోనికి తీసుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్ పేర్కొన్నారు. అలాగే వారి వద్ద నుండి 8 వేల 100 రూపాయల నగదును అదేవిదంగా వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్ లను అదుపులో తీసుకొని జప్తు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇకనైనా బీర్కూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఎక్కడ కూడా పేకాట ఆడవద్దని ఎస్ ఐ హెచ్చరించారు.

## బిజెపి ప్రభుత్వం యురియా రైతులకు అందించడంలో పూర్తిగా విఫలం:సిపిఐ వేణు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 02 (జనం సాక్షి):**
రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కేంద్ర, ప్రభుత్వం విఫలం అయిందని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి గుంటి వేణు అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని సిపిఐ నాయకులు, రైతులతో పాత బస్టాండ్ లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటీ వేణు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా బిజెపి ప్రభుత్వం యూరియా బస్తాలు రైతులకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కేంద్ర, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల యూరియా కష్టాలు తీవ్రం అయ్యాయని, ప్రతీరోజు యూరియా కోసం రైతులు తెల్లవారుజామున క్యూలో నిల్చో వలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ప్రతిరోజు సహకార కేంద్రం వద్ద రైతులు బారులు తీరుతూ చెప్పులు పెట్టి గంటల తరబడి లైన్లో




నిలుచున్నప్పటికీ స్థానిక బీజేపీ నాయకులు కనీసం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. రైతులను గోస పెట్టిన ఏ ప్రభుత్వం కూడా నిలవదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు ఉంటేనే యూరియా ఇస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని వారన్నారు.కొందరు కృత్రిమ కోరత సృష్టించి బయట విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని అడ్డుకట్ట వేసేందుకు సింగిల్ విండో కార్యాలయ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులకు యూరియా సకాలంలో అందని యెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంత్రి చంద్రన్న మిద్దె నరసన్న,అనవేని బూదన్న, నీరెడ్డి బాలయ్య,చికోటి రాజు, కంచం కిచెన్ అనలేని రాజు, అనంతుల రాజు,నీరటి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లకు మరమ్మతులు

పిట్లం,సెప్టెంబర్ 02,(జనం సాక్షి)
మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్షాలకు ఏర్పడిన గుంతలను మంగళవారం పూడ్చినట్లు పంచాయతీ కార్యదర్శి బలరాం అన్నారు.వర్షాల వల్ల రోడ్లు ధ్వంసం అవ్వడం వల్ల వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళాలని సూచించారు.అలాగే పారిశ్యుద్ధ పనులు మండల కేంద్రంలో ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## జమ్మికుంటలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా, రాస్తారోకో..

**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**
హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం రోజున జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తా నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రజలను తప్పు దోవ పట్టిస్తు, సీ బీ ఐ కి అప్పగించడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు తో పాటు కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ అలాగే మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వీణవంక లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారో

### ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు..

**వీణవంక.సెప్టెంబర్ 02(జనం సాక్షి)**
వీణవంక కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి నుండి వీణవంక మండల కేంద్రంలోని చౌరస్తాలో జమ్మికుంట,కరీంనగర్ రోడ్డు ప్రధాన రహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ నిరసనలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈసందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మూసిపట్ల తిరుపతిరెడ్డి,మాడ సాధవ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని కాంగ్రెస్ పార్టీ ఘోష్ కమిషన్ల పేరిట ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు.రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా,రైతు భరోసా,బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడి ధర్నా,రాస్తారోకో విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండలాల సీనియర్ నాయకులు వాల బాలకిషన్ రావ్, ముసిపట్ల తిరుపతిరెడ్డి,మాడ సాధవ రెడ్డి,మాఊరపు విజయ్ భాస్కర్ రెడ్డి, రాయిశెట్టి లత,మాజీ సర్పంచులు నీల కుమారస్వామి,పొదిల జ్యోతి రమేష్,పోతుల నరసయ్య,మర్రి స్వామి,నాయకులు బొబ్బల సమ్మిరెడ్డి, అడిగొప్పుల సత్యనారాయణ,చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి,భానుచందర్, తాళ్లపల్లి మహేష్,ఎండి యాసిన్, తోపాటు నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

◆సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట, సెప్టెంబర్ 02(జనం సాక్షి):** గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.

**ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి..**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

**పశువుల యజమానులకు...**

గంభీరావుపేట మండలం లింగన్నపేట



గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదానము

**సదాశివ నగర్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**

సదాశివ నగర్ మండలంలోని పద్మా జి వాడి గ్రామంలో హిందూ సేన యూత్ గణపతి ఆధ్వర్యంలో అన్నదానం అన్న కార్యక్రమం నిర్వహించినారు. మహిళలు తీపి పదార్థాలు వం డి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాసరాజు వివిధ సంఘాల సంఘాల సభ్యులు ఆనంద్, మహేందర్, బాలయ్య ,లక్ష్మణ్ రెడ్డి ,బసవయ్య, రమేష్, బాలు ,రాజారామ్, సాయి రెడ్డి, గట్ల రాజేందర్ పాల్గొన్నారు.

# ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి) ఎలాంటి అంచనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి గణేష్ నిమజ్జనం నిర్వహించనున్న టేక్రియాల్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణమును అనుకొని ఉన్న టేక్రియల్ చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా దాదాపు 700 లకు పైగా గణేషులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నదని ఆ రద్దిని దృష్టిలో పెట్టుకొని గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి కలగకుండా టేక్రియాల్ చెరువు వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెరువులోకి ఎవరు పడితే వారు వెళ్లకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గణేష్







లను నీళ్లలో వేయడానికి పెద్ద క్రేను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, వాటర్ ప్రూఫ్ షామియానా ఏర్పాటుచేసి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఫిషరీస్ ఫైర్ తదితర శాఖలచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని గణేష్ లకు తగలకుండా విద్యుత్ వైర్లను పైకి పెంచాలని, విద్యుత్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. చెరువుకు వచ్చే రహదారికి మరమ్మత్తు చేసి సిద్ధం చేయాలని, ఈనెల 4, 5, 6 తేదీలలో అధిక సంఖ్యలో వినాయకులు వస్తాయి కాబట్టి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వరుస క్రమంలో వినాయకులను నీళ్లలో వేసేలా పర్యవేక్షించాలని, సూచించారు. కామారెడ్డి ఆర్డీవో, తాసిల్దార్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్రియాల్ లో వినాయకులు వచ్చే రహదారిని పరిశీలించారు.

## పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి

గంభీరావుపేట మండలంలోని భారీ వర్షాలు, వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలన

**గంభీరావుపేట, సెప్టెంబర్ 02 (జనం సాక్షి):** భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను



పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో రాష్ట్రీయ ఆవిష్కార్

# అభియాన్ క్విజ్ పోటీలు

ప్రథమ బహుమతి పొందిన యుపిఎస్ మాచనపల్లి విద్యార్థి కాశవేన సాత్విక్ ...

**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** జమ్మికుంట మండల స్థాయిలో మంగళవారం ఏర్పాటుచేసిన రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్( %ూూూ%) క్విజ్ పోటీలలో



యుపిఎస్ మాచనపల్లి 8వ తరగతి విద్యార్థి కాశవేన సాత్విక్ ప్రథమ స్థానంలో నిలువగా మండల విద్యాధికారి శ్రీమతి మంతెన హేమలత సాత్విక్ కు బహుమతి ప్రధానం చేసినారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న కాశవేన సాత్విక్ ను యుపిఎస్ మాచనపల్లి ప్రధానోపాధ్యాయులు బి.వేణుమాధవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# పేద ప్రజల పక్షపాతి వైయస్ రాజశేఖర్ రెడ్డి

- సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనదే..!
- దేశానికే ఆదర్శంగా నిలిచిన సంక్షేమ పథకాలు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు





**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** పేద ప్రజల పక్షపాతి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాశరావు కొనియాడారు.మంగళవారం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ప్రజాదరణ పొందిన ముఖ్యమంత్రిగా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు.పేదల ఆరోగ్యమే ధ్యేయంగా ఆరోగ్యశ్రీని, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించి న ఘనత ఆయనకే దక్కిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత ధన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ గజ బీమ్ కార్ జగన్, కాంగ్రెస్ నాయకులు అమీర్ శెట్టి రాజలింగం, అమీర్ శెట్టి తిరుపతి, చింతల రాజు,దున్నపోతుల రాజయ్య, నన్ను, పొన్నం,చంద్రయ్య గౌడ్, దూడం ప్రకాష్, పహీమ్, గాదాసు రవి, న్యాతరి దేవేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని పీస్ కమిటీ సమావేశం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని అన్ని వర్గాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సిఐ సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకుల తో పీస్ కమిటీ సమావేశంలో సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం నిబంధనలు తప్పక పాటించాలన్నారు. హిందూ ముస్లిం బాయ్ బాయ్ అనే విధంగా అన్ని వర్గాలు కలిసి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్ తో పాటు గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గణేశుని నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

**- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :
గణేష్ నిమజ్జన ఉత్సవాలకు స్థానిక పెద్ద చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. మంగళవారం పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. గణేష్,నిమజ్జన కార్యక్రమం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. నిమజ్జనం రోజు స్థానిక మున్సిపల్ సిబ్బందితోపాటు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తిప్పరాజు రమేష్ పేర్కొన్నారు. ఆయన వెంట ఏ ఈ రాజ్ కుమార్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గణేష్ ని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తాళ్లపల్లి,జూపల్లి**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
గణేష్ ని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రిజర్వేషన్ జిల్లా పరిషత్ ఆశావాహ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కోరారు. మంగళవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని చిన్నకల్వల, కాట్నపల్లి, కనుకుల, తొగర్రాయి, రాముని పల్లి, పూసాల గ్రామ లో వినాయక మండపాల ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రజలందరూ యువకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల రామారావు, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సుద్దాల సింగిల్విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, మైలారం నారాయణ, ఓజ్జ సంపత్, ఫకీర్ యాదవ్, మొలుగూరి అంజయ్య గౌడ్, క్య దాసి చంద్రమౌళి, కల్వల నారాయణ, ఏరుకొండ రమేష్, తిరుపతి, గందె మల్లికార్జున్, గుర్రం శ్రీను, రాజు తో పాటు అన్ని గ్రామాల యువకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘ఖని’లో ప్రదీప్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు బీజేపీ తిలక్‌నగర్ మాజీ మండల అధ్యక్షులు గోపగోని నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో అమ్మపరివార్‌లో మంగళవారం నిర్వహించారు.ముందుగా కేక్‌కట్ చేసి ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి మహావది రామన్న వచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ సులువ లక్ష్మీనర్సయ్య, మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్‌గౌడ్,సీతకారి చంద్ర శేఖర్, మాజీ మండల అధ్యక్షుడు గొడిశాల కమలాకర్, కొమ్ము శ్రీను,చుక్కల రాములు, సమ్మిరెడ్డి, శ్రావణ్, రాకేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి దీవెనలు ప్రజలపై ఉండాలి

**సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి)**
విఘ్నములు తొలగించే విగ్నేశ్వరుడి దీవెన లు ప్రజలందరిపై ఉండాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జవహర్ నగర్ విఘ్నేశ్వరుడి మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఎస్సైలు శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ, తొలి పూజ గణపతి కి నిర్వహించిన అనంతరమే సకల దేవతలను పూజించే ఆనవాయితీ హిందూ సాంప్రదాయంలో ఉందని నవరాత్రి తొమ్మిది రోజులు నిష్ఠ నియమాలతో వివిధ రకాల పూజా కార్యక్రమాలు చేపట్టి విఘ్నేశ్వరుని కొలుస్తామని ఆ ఆది దేవుడి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు ,అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు,పాడి పంటల తో విరజిల్లాలని కొనియాడారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్**



సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :
విగ్నేశ్వరుని చూపు ప్రజలందరికీ ఉండాలని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గోపగాని సారయ్య గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ వేడుకున్నారు. మంగళవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాట్నపల్లి, చిన్నకల్వల ఎల్లమ్మ దేవాలయం, ఉప్పరపల్లి, నీరుకుల్ల, వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమాజానికి ఐక్యత కు శాంతి భక్తికి ప్రతి కని, గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, మాజీ సర్పంచ్లు కోటగిరి విజేందర్ గౌడ్, సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాసరి సతీష్, కోటగిరి రమేష్, మూల సత్యం, రవీందర్, అజయ్, ఆకుల స్వామి, తిరుపతి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.